



బాధ్యతలు తీసుకున్న అనంతరం కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ జానకీ ధరావత్

ప్రజాభద్రతే ధ్యేయం

- పాలమూరు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకీ ధరావత్

మహబూబ్‌నగర్, జూన్ 20 : మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా గురువారం జానకీ ధరావత్ బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు ఆమెకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాభద్రతే ధ్యేయంగా పోలీసుశాఖ పని చేస్తోందని అన్నారు. శాంతి భద్రతల కోసం కలిసికట్టుగా పోలీసులు పని చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, పోలీసులు కూడా ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాల నివారణ, గంజాయిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇసుక అక్రమ రవాణా, పోక్సో కేసులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ఎస్పీ కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు.

మిషన్ భగీరథ సర్వే పూర్తి చేయాలి

» కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా/గోపాల్‌పేట, జూన్ 20 : జిల్లాలోని ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్న తీరు, సమస్యలపై చేపడుతున్న సర్వే ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులు, ఎంపీవోలను కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతీ ఇంటికి సరిపడా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందా, లేదా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి సర్వే వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతీ ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన గోపాల్‌పేట మండల కేంద్రంలోని అయోధ్యనగర్‌లో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బంగారమ్మగడ్డ, బీసీ కాలనీల్లోని పాఠశాలలతో పాటు, పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి..

వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులో పూడుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించాలని సూచించారు. ప్రతీ శుక్రవారం డ్రై డే నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రబలితే అందుకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేపట్నుంచి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవో, డీపీవోలు గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. జడ్పీ సీఈవో యాదయ్య, డీఎల్‌పీవో రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీవోలు, డీపీవోలు పాల్గొన్నారు.

బీమాతో ధీమా

- » బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిన పంటల బీమా పథకం
- » తీవ్రంగా నష్టపోయిన రైతులు
- » పథకం అమలుపై శిక్షణ పొందుతున్న అధికారులు
- » దిగుబడి తగ్గినా బీమా వర్తించేలా నిర్ణయం
- » ఉమ్మడి పాలమూరులో దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటల సాగు

పంటల బీమా పథకం రైతులకు ధీమా ఇవ్వనుంది.. ఎండా వానలను లెక్కచేయకుండా చీడపీడల నుంచి పంటను కాపాడుకొని పంట చేతికందే సమయంలో విపత్తుల కారణంగా నష్టపోయినా... దిగుబడి తగ్గినా రైతులకు కన్నీరే మిగిలేది. కానీ నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రైతులకు అండగా నిలవాలని పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ పథకాన్ని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమాను అమలు చేయడంతో పాటు గతానికి భిన్నంగా పథకంలో మార్పులు చేస్తే రైతులకు లబ్ది చేకూరనున్నది.



మహబూబ్‌నగర్, జూన్ 20: పంటల బీమా పథకం రైతులకు ధీమా ఇవ్వనుంది.. ఈ పథకాన్ని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట నాశనమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం అమలు చేసిన నాటినుంచి పంటల బీమా పథకాన్ని పక్కన పెట్టారు. ఈ పథకం అమలు చేయాలని విపక్షాలు ఆందోళన చేసినా పట్టించుకోలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు గతానికి భిన్నంగా పథకంలో మార్పులు చేస్తుండటంతో రైతులకు మరింత లబ్ధి చేకూరనుంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు వానాకాలంలో 15 లక్షల ఎకరాల్లో పంటలను సాగుచేస్తారు. అందులో సగానికిపైగా వరి సాగు చేయనున్నారు. ఇందులో ఒక్క పాలమూరు జిల్లాలో గతేడాది వానాకాలంలో 3.45 లక్షల ఎకరాల్లో వివిధరకాల పంటలను సాగు చేయగా, అందులో వరిసాగే 1.92లక్షల ఎకరాల్లో సాగుచేడం విశేషం. జోగుళాంబ గద్వాల జిల్లాలో 82 వేల ఎకరాలు, వనపర్తి జిల్లాలో 1.87 లక్షల ఎకరాల్లో, నాగర్‌కర్నూల్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. ఈ ఏడాది కూడా ఇదే లక్ష్యంతో వ్యవసాయశాఖ ముందుకు పోతోంది.

దిగుబడి తగ్గినా బీమా వర్తింపు

ఇదివరకు వడగండ్లు, భారీ వర్షాలకు పంట నష్టపోతే రైతులకు కొంత పరిహారం చెల్లించేవారు. ఇప్పుడు పంటల బీమాతో అన్ని రకాల పంట నష్టాలకు బీమా సొమ్ము చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దిగుబడి తగ్గినా బీమా వర్తించనుంది. అంటే నకిలీ విత్తనాలతో పంట దిగుబడి రాక చాలామంది నష్టపోతుంటారు. ముఖ్యంగా గద్వాల, అలంపూర్ ప్రాంతాలలో నకిలీ విత్తనాల కారణంగా పత్తి పంట ఏపుగా పెరిగినా కాయలు రాకపోవడం, తక్కువ కాయలు కాయడం వంటి ఫిర్యాదులు వస్తుంటాయి. వరి పైరులో కూడా గింజ పాలుతాగే దశలో వివిధ రోగాల వలన పంట నష్టం జరుగుతోంది. ఇలా నష్టపోయిన రైతులకు కూడా పంటల బీమా పథకం వరంగా మారనున్నదని సమాచారం. ప్రభుత్వం ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

పథకంపై అధికారులకు శిక్షణ

ప్రభుత్వం పంటల బీమా అమలు చేయనున్నందున ఈ పథకంపై రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులకు, జిల్లా స్థాయిలో వ్యవసాయశాఖ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తు న్నారు. ఇదివరకు పంటలు సాగుచేసే సమయం జూన్-జూలైలో ప్రీ మియం చెల్లించేవారు. కానీ విపత్తులు ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో సంభవించే అవకాశం ఉన్నందున అప్పుడే ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వం భావిస్తోంది. బీమా మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. గ్రామంలో 250 ఎకరాలకు పైగా సాగుచేసే పంటను గ్రామ యూనిట్‌గా, మండలంలో 2,500 ఎకరాలకన్నా ఎక్కువగా సాగు చేసే పంటను మండల యూనిట్‌గా ఎంపిక చేయనున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇంకా ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు రావాల్సి ఉందని ఆయన తెలిపారు.



రెండేళ్ల కిందట వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

పాడి రైతులకు ప్రోత్సాహకమేదీ?

- నాలుగేళ్లుగా నిలిచిన నాలుగు రూపాయల ప్రోత్సాహకం
- రెగ్యులర్ బిల్లులు సైతం అందని పరిస్థితి
- నాగర్‌కర్నూల్ జిల్లాలో బకాయి పడిన రూ.45 కోట్ల పాల బిల్లులు



వెల్దండ, జూన్ 20 : వ్యవసాయంతో పాటు అనుబంధరంగమైన పాడిని నమ్ముకున్న రైతులు పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సంస్థ అయిన విజయా డెయిరీలో పాలుపోసే రైతులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో వ్యవసాయలో పెట్టుబడి కూడా వెళ్లడం లేదు. కుటుంబ పోషణ కోసం పాడి పశువులను నమ్ముకున్న రైతులకు పాల బిల్లులు సకాంలో చెల్లించకపోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను పోత్సహిస్తామని పాలకులు చెబుతున్నా అమలు చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పాల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే రెండోస్థానంలో నిలిచిన నాగర్‌కర్నూల్ జిల్లా రైతులకు గత ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం, రెగ్యులర్ బిల్లులు సుమారు రూ.45 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి.

నాలుగేళ్లుగా జాడలేని ప్రోత్సాహకం

బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో పాడిరైతులను ప్రోత్సహించేందుకు లీటరుకు నాలుగు రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదట్లో రెండేళ్లపాటు సాఫీగానే ప్రోత్సాహకం రైతులకు అందేది. ఆ తరువాత రెండుమూడేళ్లకోసారి రావడం పరిపాటిగా మారింది. 2020 ఏప్రిల్ నుంచి రైతులకు ప్రోత్సాహకం పూర్తిగా బంద్ చేశారు. నాలుగేళ్లుగా ప్రోత్సాహకం రాకపోవడంతో సుమారు రూ.27 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ కష్టాలు తీరుతాయనుకుంటే రెగ్యులర్ బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టారని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మే 1 నుంచి మూడు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో సుమారు రూ.18 కోట్ల మేర రైతులకు రావాల్సిఉంది. దీంతో తమకు పాడిపశువుల పోషణ భారంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

జిలా వ్యాప్తంగా పాలసేకరణ ఇలా..

జిల్లాలో 7,500 మంది రైతులు విజయాడెయిరీలో పాలు పోస్తున్నారు. దీనికిగాను గ్రామాలలో 220 పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో కల్వకుర్తి పాలశీతలీకేంద్రంలో 38వేల లీటర్లు, అచ్చంపేటలో 11వేల లీటర్ల పాలు ప్రతినిత్యం వస్తుంటాయి. వీటితోపాటు బీఎంసీ కేంద్రాలైన వెల్దండలో 12వేలు, నాగర్‌కర్నూల్‌లో 2,600, కొండారెడ్డిపల్లికి 17,000, మాదారంలో 2,400, గుండూరులో 1,600, ఊర్కొండలో 6,600, కుప్పగండ్లలో 7,500 లీటర్ల పాలను ప్రతినిత్యం సేకరిస్తుంటారు. ఈ క్రమంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించి ఆదుకోవాలని జిల్లాలోని పాడి రైతులు కోరుతున్నారు.



కేంద్రంలో పాలుపోస్తున్న పాడిరైతు

సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం



పెండింగ్ బిల్లుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని టీఎస్‌డీడీసీడీడీ సత్యనారాయణయాదవ్ తెలిపారు. పాల సేకరణ పెరగడంతో పాలపొడి, వెన్న, నెయ్యి వంటి పాడి ఉత్పత్తులను తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలకు విజయాడెయిరీ ఉత్పత్తులను సరఫరాచేసే ఆలోచన చేస్తున్నాం, దీంతో సమస్య పరిష్కారం అవుతుంది. పాడి రైతులు ప్రోత్సాహక డబ్బులు, పాల బిల్లుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరంలేదు.

- సత్యనారాయణయాదవ్, టీఎస్‌డీడీసీ డీడీ

పశుపోషణ భారమవుతోంది



బిల్లులు పెండింగ్‌లో ఉంచడంతో కుటుంబ పోషణ, పాడి పశువులను పోషించడం భారమవుతోంది. ప్రతీ 15 రోజులకోసారి సక్రమంగా బిల్లులు చెల్లించాలి. రెగ్యులర్‌గా బిల్లులు రాకపోవడంతో దాణా ఖర్చులకు సైతం కొన్ని సందర్భాల్లో అప్పులు చేయాల్సి వస్తోంది. బిల్లులు ఆలస్యంగా ఇస్తే మేము చేసిన అప్పులకు మిత్తి చెల్లించేందుకే సరిపోతుంది. అదేవిధంగా నాలుగేళ్ల క్రితం నిలిచిపోయిన లీటరుకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం పెండింగ్ బిల్లులు ఇవ్వాలి.

- గోసుల సాయిలు, పాడిరైతు, వెల్దండ

సర్వరోగ నివారిణి యోగా

- శారీక దృఢత్వం సమతుల్యత
- రోగనిధోక శక్తి పెంపునకు దోహదం
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రస్తుతం మారిన జీవనశైలి, ఆహారపు అవాట్లు మానవుడి అయుష్షును తగ్గిస్తున్నాయి. సర్వం కల్తీమయం కావడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. చిన్న వయస్సులోనే అనేక రుగ్మతలకు లోనవుతున్నారు. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు యోగా ఉత్తమ మార్గం. వ్యాధులతో చిన్నాభిన్నమైన రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించేది యోగానే అని ప్రకృతి వైద్యులు చెబుతున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.



నారాయణపేటలో పతంజలి యోగా సమితి అధ్వర్యంలో యోగా చేస్తున్న దృశ్యం

నారాయణపేట/మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జూన్ 20: అంతర్జాతీయంగా ప్రపంచ దేశాలు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నాయి. దీనికి కారకుడు భారత ప్రధాని మోదీ. 2014 సెప్టెంబరు 27న యూనైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో మోదీ ప్రపంచ దేశాలను ఉద్దేశించి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించాలని కోరగా ఆయన అభ్యర్థనకు 2014 డిసెంబరు 11న యూనైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ఆమోద ముద్ర వేశారు. అందులో భాగంగానే హిందూ ధర్మంలో పుట్టిన యోగాను జూన్ 21న ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నాయి.

సంపూర్ణ ఆరోగ్యం కోసం..

మనిషి తన జీవితంలో ఏ కార్యాన్ని ఆచరించాలన్నా.. తనకున్న గమ్యాన్ని చేరుకోవాలన్నా.. దానికి ప్రధానమైన సాధనం శరీరం. శరీరం లేకపోతే ఇవేవి జరగవు. శరీరం ఆరోగ్యవంతమైనదిగా ఉండాలి. అప్పుడే ఈవన్నీ సాధ్యమౌతాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రధాన మార్గం యోగా భ్యాసం. శరీరానికి నిత్యం వ్యాయామం జరగాలి. కొద్దిసమయం యోగాసనాలు, ప్రాణాయం చేయాలి.

యోగాతో రోగాల కట్టడి..

యోగాతో అనేక రోగాలను కట్టడి చేయవచ్చు. కరోనా సమయంలో కరోనా నుంచి బయటపడాలంటే భౌతికదూరం, మాస్కు, శానిటైజర్, రోగనిరోధకశక్తి పెంపొందించుకోవడం ఒక్కటే మార్గమని డాక్టర్లు సూచించారు. మానవశరీరంలో అతిముఖ్యమైన శ్వాసకోశపై కరోనా తీవ్ర ప్రభావం చూపడంతో చాలా మంది మృతి చెందారు. ఈ దుస్థితి నుంచి బయట పడటానికి ప్రతీరోజు గంట ప్రాణాయామంతో ఊపిరిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆసనాల అభ్యసనం ద్వారా రోగ నిరోధకశక్తి పెంచుకోవచ్చు.

29 ఏళ్లుగా యోగా శిక్షణ..

మహబూబ్‌నగర్ పట్టణంలోని డాక్టర్ ప్రేమ్‌కుమార్ 29 ఏళ్లుగా యోగా నేర్పిస్తున్నారు. ప్రేమ్‌హెల్త్ క్లబ్ స్థాపించి జిల్లాపరిషత్ మైదానంలో ప్రతీరోజు యోగా చేయిస్తున్నారు. ఎంతో మంది యోగా నేర్చుకుంటున్నారు. యోగా ఆసనాలు చేస్తూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని కోరుతున్నారు.



యోగా ఆసనాలు చేస్తున్న చిన్నారి(ఫైల్)



జడ్పీ ఆవరణలో యోగా చేస్తున్న డాక్టర్ ప్రేమ్‌కుమార్

సేవకుడిగా పనిచేస్తా

- విజయోత్సవ ర్యాలీలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

గద్వాల టౌన్, జూన్ 20 : నమ్మకంతో గెలిపించిన ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం సేవకుడిగా పనిచేస్తానని నాగర్‌కర్నూల్ లోక్‌సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో నెలకు ఒకసారి పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తానని తెలిపారు. ఎంపీగా ఎన్నికైన అనంతరం గురువారం తొలిసారి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను పార్టీ శ్రేణులు అనంతపురం స్టేజి వద్ద గజమాలతో స్వాగతించారు. అక్కడి నుంచి జమ్ములమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి కోసం గద్వాల నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని తెలిపారు. అదే సమయంలో గత పాలకుల అసమర్థ విధానాలు, అవినీతి వల్ల తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ తమ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ సందర్భంగా సంక్షేమ పథకాల అమలులో కొంత ఇబ్బంది తలెత్తినా సత్వరమే వాటన్నింటిని అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన కార్యాచరణ చేపట్టిందన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా పట్టణం సమీపంలోని మెడికల్ కళాశాలను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గట్టు తిమ్మప్ప, బండారి భాస్కర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గంజిపేట శంకర్, మధుసూదన్‌బాబు, లత్తిపురం వెంట్రామి రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.



విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

25 నుంచి బీఆర్ఏవోయూ డిగ్రీ ప్రయోగ పరీక్షలు

పాలమూరు యూనివర్సిటీ, జూన్ 20 : అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ఈ నెల 25 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తు న్నట్లు ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి, బీఆర్ఏ ఓయూ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రయోగ పరీక్షలను ఉమ్మడి జిల్లా పరిధిలోని షాద్‌నగర్, నారాయణపేట, కొండనాగుల, జడ్చర్ల, కల్వకుర్తి ప్రభుత్వ కళాశాలలతో పాటు మహబూబ్ నగర్ ఎన్‌టీఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డుతో హాజరు కావాలని తెలిపారు.

విరిగి పడిన విద్యుత్ స్తంభం

తెలకపల్లి, జూన్ 20 : నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో విద్యుత్ స్తంభం విరిగి పడింది. గురువారం పోలీస్‌స్టేషన్ రోడ్డులో రహదారిలో గ్రామ పంచాయతీ సంబంధించిన ఎక్స్‌కవేటర్‌తో పిచ్చి మొక్కలు, చెట్లు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరుతో సహా స్తంభం కింద పడిపోయింది. అంతకు ముందే అక్కడ కొంతమంది పిల్లలు ఆడుతూ ఉన్నారు. వారు అక్కడి నుంచి వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.


రోడ్డుకు అడ్డంగా పడిన విద్యుత్ స్తంభం

ఓం

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున/భ్రమరాంబ కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ (3D తెలుగు)
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ (3D హిందీ)
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటెదాన్
స్వప్న 35ఎంఎం ఎ/సి - కాటెదాన్
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్2 నోము - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	మూవీటైమ్ - అమీర్‌పేట
షా షహెన్‌షా - చింతల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి
జె.పి.సినిమాస్ - చందానగర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	మంత్రామాల్ - అత్తాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	సుధా - శాలిబండ
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	అపర్ణ వన్ - నల్లగండ్ల
ఐకాన్ - హైటెక్‌సిటీ	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,6.05	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,7.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50am
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.50pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 2.30pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.25pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 2.30pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.40am	సినీటౌన్ - మియాపూర్ 10.00pm
ఎస్2 నోము - మల్లాపూర్ 2.25pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.30pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 6.35pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm

ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వేబుమాల్ - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్	సాయికృష్ణ 70 - కరీంనగర్
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	GHR కాంప్లెక్స్ - కోదాడ	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల 70 - కరీంనగర్

SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25pm

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.50pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 2.30pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 6.00pm	అట్రియమ్ - గచ్చిబౌలి 11.05am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.20pm
గలేరియా - పంజాగుట్ట 8.25pm	ఎస్2 నోము - మల్లాపూర్ 5.15pm	సినిమాస్ - బాలానగర్ 5.30pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.20pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 3.10pm	సినిమాస్ - చందానగర్ 5.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - చందానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్
ఎం.పి మాల్ - కాచిగూడ	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ	వేబుమాల్ - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్	GHR కాంప్లెక్స్ - కోదాడ	తిరుమల 70 - కరీంనగర్

OCEAN FILM ENTERTAINMENT/THROUGH-V.R.KOLLI-9849761038/9966973749

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.00,9.00	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.55am	సుధా - శాలిబండ 2.00pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.40am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.40pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.45pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40,7.55	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10,7.30,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.15am
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.25,7.45	సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.25,10.25
గలేరియా - పంజాగుట్ట 2.20,10.35	ఏషియన్ రాధిక - కాప్రా 11.10,4.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.45,7.45	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,5.25,8.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.05,7.40
పివిఆర్ - ముసారాంబాగ్ 2.10,5.15	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,5.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,4.45	సినిమాస్ - బాలానగర్ 11.40,5.10,7.50
అట్రియమ్ - గచ్చిబౌలి 1.50pm	సినిమాస్ - చందానగర్ 11.40,5.10,7.50
ఎస్2 నోము - మల్లాపూర్ 2.10,10.30	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.30,8.05	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,8.05	మూవీటైమ్ - అమీర్‌పేట 12.30,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 12.45,10.45
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.15,7.35	టివోలి - సికింద్రాబాద్ 11.30,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 3.15pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,6.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.20pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,7.45,10.30

ఎస్2 - వరంగల్	మల్టీప్లెక్స్ - గద్వాల్	సాయిబాబా - షాద్‌నగర్	శ్రీరామ 70 - జగిత్యాల
జెమిని - మంచిర్యాల	తిరుమల - సూర్యాపేట	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	అన్నపూర్ణ 70 - జమ్మికుంట
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	శాంతమహల్ - ఆందూర్	లక్ష్మి 70ఎంఎం - మాల్
అశోక 70 - హన్మకొండ	వేబుమాల్ - నిజామాబాద్	మహేశ్వరి 70 - బాన్స్‌వాడ	శ్రీరామ 70 - సుల్తానాబాద్
సాయిరాం 70 - ఖమ్మం	సినిమాస్ - ఆర్మూర్	స్వర్ణ క.మం - జనగాం	SR సినిమాస్ - మంథని
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస - మహబూబ్‌నగర్	కాకతీయ 70 - పరకాల	మురళీ 70 - రాయచూర్
ప్రతిమ - కరీంనగర్	నటరాజ్ - నిజామాబాద్	సాయి డీలక్స్ - నర్సాపూర్	

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15


ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45am	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.45pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25pm	మంత్రామాల్ - అత్తాపూర్ 12.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.15pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
గలేరియా - పంజాగుట్ట 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 7.50pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50am
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.55pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 5.00pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
ఎస్2 నోము - మల్లాపూర్ 2.25pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.25pm	సినీటౌన్ - మియాపూర్ 10.00pm
ఎం.పి మాల్ - కాచిగూడ 5.10pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.05pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45am
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.05pm	

ఎస్2 - వరంగల్	సినిమాస్ - ఆర్మూర్	సీతారామ 70 - ఇల్లందు	రామ 70ఎంఎం - వనపర్తి
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	బృందావన్ 70 - ఆర్మూర్	లక్ష్మి - యాదగిరిగుట్ట
శ్రీనివాస - కరీంనగర్	తిరుమల 70 - కరీంనగర్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్	మహానంద 70 - కాజీపేట్
గీతా - నిజామాబాద్	జెమిని 70 - మంచిర్యాల	రామ 70ఎంఎం - వనపర్తి	సూర్య క.మం - నెక్కొండ
వేబుమాల్ - నిజామాబాద్	మనోహర - నారాయణపేట	అలంకార్ 70 - సూర్యాపేట	వినయాంబ 70ఎంఎం - ముక్తిపాడు
GHR కాంప్లెక్స్ - కోదాడ	బాలాజీ 70 - జగిత్యాల	శ్రీనివాస - గోదావరిఖని	

RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఈ చిత్ర హీరో "ఉపేంద్ర" హీరోయిన్ "చాందిని" ఇతర నటీనటులు ఈ రోజు ఉ॥ 8.00 గం.ల ఆటకు దేవి 70ఎంఎం ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్‌లో వీక్షించుటకు విచ్చేయుచున్నారు



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 8.00am
	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.00
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 8.00am
శ్రీప్రేమ 70ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00	మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00pm	ఎస్2 నోము - మల్లాపూర్ 11.10am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.25am	జిఎస్ఎమ్ - మదీనగూడ 3.25pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.20pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.15pm
గలేరియా - పంజాగుట్ట 10.30am	సినిమాస్ - బాలానగర్ 10.40pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20am	సినిమాస్ - చందానగర్ 10.40pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.35am	సినీటౌన్ - మియాపూర్ 4.30pm
పివిఆర్ - ముసారాంబాగ్ 12.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.55pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.00am

జెమిని - వరంగల్	భవాని 70 - కాజీపేట	అశ్విని ఎ/సి - తొర్రూర్	సినిమాక్స్ - జహీరాబాద్	బాలాజీ - బెల్లంపల్లి
వెంకట్రామణ - వరంగల్	అన్నపూర్ణ - జమ్మికుంట	సినిమాక్స్ - వికారాబాద్	భువనేశ్వరి - విజా	SR సినిమాస్ - మంథని
మమత 70 - కరీంనగర్	తిరుమల 70 - ములుగు	మణికంఠ - చేవెళ్ల	రాజేష్ - గోదావరిఖని	శ్రీరాము - సుల్తానాబాద్
నవ్య 70 ఎ/సి - హుజూరాబాద్	వసుంధర - భువనగిరి	వెంకటేశ్వరమహల్ - తిరుమలగిరి	సంతోష్ 70 - గద్వేల్	మనోహర్ - నారాయణపేట
రామకృష్ణ 70 - వికారాబాద్	స్వర్ణ క.మం - జనగాం	తిరుమల - నల్గొండ	దుర్గ క.మం - జగిత్యాల	పూర్ణ - రాయచూర్

CHANDU ENTERTAINMENTS 9912499933

రేపే బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.20pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.15am
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.30pm	ఎస్2 నోము - మల్లాపూర్ 10.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.50am
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00am	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 5.10pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.30pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.10pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm	గీతా - నిజామాబాద్ 7.25pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am	శ్రీదేవి మాల్ - హన్మకొండ 4.20pm

ఎస్2 - వరంగల్ | వేబుమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | మురళీ 70 - రాయచూర్

VISHNU VARSHINI CREATIONS THRO MEGANA FILMS 9246585220/8897866661

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.00am
ఎస్2 నోము - మల్లాపూర్ 11.00am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	శ్రీరామ 70 - వనపర్తి	మహేశ్వరి - నారాయణపేట
ఎస్2 - వరంగల్	పరమేశ్వరి - కొత్తకోట	రవి 70 - నాగర్‌కర్నూల్
వెంకట్రామ - వరంగల్	వెంకటేశ్వర - కొల్లాపూర్	తిరుమల 70 - గజ్వేల్
సాయిరాం 70 - ఖమ్మం	వెంకటేశ్వర - నకిరేకల్	సూర్య క.మం - నెక్కొండ
తిరుమల 70 - నల్గొండ	అలంకార్ - సూర్యాపేట	వెంకటేశ్వర - వలిగొండ
దేవి 70ఎంఎం - జడ్చర్ల	మురళీ డీలక్స్ - జమ్మికుంట	భవాని 70 - కాజీపేట

DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటెదాన్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎస్2 నోము - మల్లాపూర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినీటౌన్ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
గలేరియా - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఇసుక టిప్పర్ పట్టివేత

జడ్చర్ల, జూన్ 20 : జడ్చర్ల మునిసిపాలిటీలోని బురెడ్డిపల్లి సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను బుధవారం రాత్రి పట్టుకున్నట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. అనుమతి లేకుండా తరలిస్తుండడంతో ఇసుక టిప్పర్‌ను పట్టుకుని, డ్రైవర్, ఓనర్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటి మట్టం

దేవరకద్ర, జూన్ 20 : కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. గురువారం నాటికి 11 అడుగులకు చేరింది. జూరాల నీరు వదలడంతో తీలేర్ పంప్ హౌస్ నుంచి ఒక మోటార్ ద్వారా కృష్ణా జలాలను కోయిల్ సాగర్‌కు తరలించడంతో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 32.5 అడుగులు కాగా, ఇంకా 21.5 అడుగుల వచ్చి చేరితే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉంది.

కులం పేరుతో ధూషించిన వ్యక్తికి రెండేళ్ల జైలు, జరిమానా

దామరగిద్ద, జూన్ 20 : కులం పేరుతో దూషించిన వ్యక్తికి మహబూబ్‌నగర్ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్స్ న్యాయాధికారి శారదాదేవి రెండేళ్ల జైలు, రూ.15 వేలు జరిమానా విధించినట్లు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. దామరగిద్ద మండలం అన్నసాగర్‌కు చెందిన మల్లేష్(మాదిగ) అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషించాడని ఇదే గ్రామానికి చెందిన జగన్నాథరెడ్డిపై 24 డిసెంబరు 2016లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అప్పటి దామరగిద్ద ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఎనిమిది మంది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టగా వాస్తవమని రుజువు కావడంతో కులంపేరుతో దూషించిన వ్యక్తికి రెండేళ్ల జైలు, జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.


మాచర్ల పెద్ద చెరువులో నల్లమట్టి తవ్వుతున్న ఎక్స్‌కవేటర్


టిప్పర్లలో మట్టిని తరలిస్తున్న దృశ్యం

విచ్చలవిడిగా.. నల్లమట్టి తవ్వకాలు

» దెబ్బతింటున్న మాచర్ల పెద్ద చెరువు » 200 ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నార్థకం

గట్టు, జూన్ 20 : నల్లమట్టి తవ్వకాలు విచ్చలవిడి గా కొనసాగుతుండటంతో గట్టు మండలంలోని మాచ ర్ల పెద్ద చెరువు దెబ్బతింటోంది. దీంతో చెరువు కింద సాగు ప్రశ్నార్థకంగా మారుతోంది. విజయనగర సామ్రాజ్య రాజుల కాలంలో ఈ చెరువును నిర్మించారు. వర్షాలు పుష్కలంగా కురిస్తే చెరువులో చేరే నీటితో 200 ఎకరాల ఆయకట్టులో పంటలు సాగవుతాయి. గట్టు ఎత్తిపోతల లిఫ్ట పనులు దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ చెరువులోని వేల క్యూబిక్ మీటర్ల నల్లమట్టిని ఎక్స్‌వేటర్లతో తవ్వి, పెద్ద టిప్పర్లతో తరలిస్తున్నారు. దీంతో ఇప్పటికే సగం చెరువు ఖాళీ అయ్యింది. ఇటీవల స్థానికులు మట్టి తవ్వకాలను అడ్డుకొని నిరసన తెలిపారు. అయినా తవ్వకాలను మాత్రం ఆపలేదు. గ్రామస్థులు నిలదీస్తే, తమకు అనుమతులున్నాయని సమాధానం ఇస్తున్నారు. అయితే మట్టి తవ్వకంతో చెరువు దెబ్బతినడంతో పాటు, అంచునే ఉన్న గ్రామానికి కూడా ముప్పు తప్పదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

బలహీనమవుతున్న చెరువు కట్ట

ఇష్టారాజ్యంగా చెరువులోని నల్లమట్టిని తవ్వేస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అడుగు భాగం నుంచి మట్టిని తవ్వేస్తుండటంతో, చెరువు కట్టలోకి నీరు ఇంకి బలహీనం అవుతోందని, భవిష్యత్తులో కట్ట తెగిపోయి గ్రామం ముంపునకు గురయ్యే ప్రమాదముందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఆయకట్టు పొలాల్లో ఊట నీరుతో పంటల సాగు ప్రశ్నార్థకం కానుందని చెప్తున్నారు. చెరువు నిండిన తర్వాత అదనపు నీరు అలుగు ద్వారా దిగువకు పారాల్సి ఉంటుంది. అయితే చెరువులో ఎక్కువ లోతుకు నల్లమట్టి తవ్వడంతో అలుగు ఎగువకు చేరి, అదనపు నీరు పారడం కష్టమవుతుంది. దీంతో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదముందని చెప్తున్నారు. దీనికి తోడు మరమ్మతులు చేపట్టకపోవడంతో కట్ట ఇప్పటికే బలహీనమైంది.

గ్రామానికి ముప్పు



బుడకల ప్రకాష్, అల్ ఇండియా అంబేడ్కర్ యువ జన సంఘం జిల్లా అధ్యక్షుడు, మాచర్ల : మాచర్ల చెరువులో అక్రమంగా నల్లమట్టి తవ్వకాలు చేపడున్నారు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. మోతాదుకు మించి మట్టి తవ్వడం వల్ల గ్రామంతో పాటు, ఆయకట్టు సాగు ప్రమాదంలో ఉంది. అనుమతులు ఉన్నాయంటూ ఇష్టానుసారం తవ్వకాలు జరపడం వల్ల చెరువు ఉనికికే ప్రమాదం వాటిల్లనుంది.

నీటి పారుదల శాఖ అనుమతి

కొద్ది రోజుల క్రితం ఈ విషయం మా దృష్టికి వచ్చింది. మాచర్ల చెరువులో నల్ల మట్టి తవ్వకాలకు నీటిపారుదల శాఖ నుంచి అనుమతి తీసుకున్నట్లు కాంట్రాక్టర్ తెలిపాడు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ఈఈని వాకబు చేశాను. డీఈని చెరువు వద్దకు పంపించి వివరాలు తీసుకుంటానని తెలిపారు.

- సరితారాణి, తహసీల్దార్

రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే చర్యలు

కల్వకుర్తి, జూన్ 20 : రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే చర్యలు త ప్పవని డీఎస్‌వో స్వామికుమార్ అన్నారు. కల్వకుర్తి మండలం తర్నికల్ సమీపంలోని శ్రీఎస్‌ఆర్‌వీ రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి తరలిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు గురువారం మిల్లును ఆయన తనిఖీ చేశారు. మిల్లు ఆవరణలో డీసీఎంలో ఉన్న బియ్యం బస్తాలను పరిశీలించి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. రిపోర్టు ఆధారంగా చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం డీసీఎంలోని బియ్యాన్ని సీజ్ చేసి స్థానిక రాఘవేంద్ర పారాబాయిల్డ్ మిల్లుకు తరలించారు.

మ్యాన్‌హోల్‌లో పడి మునిసిపల్ కార్మికుడి మృతి

మహబూబ్‌నగర్, జూన్ 20 : అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్ శుభ్రం చేస్తున్న మునిసిపల్ కార్మికుడు అందులోనే పడి చనిపోయాడు. ఏనుగొండకు చెందిన మునిసిపల్ కార్మికుడు కాలె చంద్రయ్య (50) బుధవారం సాయంత్రం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ శుభ్రం చేయడానికి వెళ్లాడు. ఎనిమిది అడుగుల లోతు, మూడు అడుగుల వెడల్పు ఉన్న మ్యాన్‌హోల్‌లో రాడ్ సాయంతో అందులోకి దిగి శుభ్రం చేశాడు. అదే రాడ్ పట్టుకుని పైకి రావడానికి ప్రయత్నించే క్రమంలో రాడ్ విరిగి కిందపడటం, ఆ రాడ్ గాయం కారణంగా అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయాన్ని ఎవరూ గమనించకపోవడంతో రాత్రంతా అందులోనే మృతదేహం ఉండిపోయింది. కుటుంబ సభ్యులు కూడా రాత్రి ఇంటికి రాకపోవడంతో అతని కోసం వెతికారు. గురువారం మృతుడి ద్విచక్రవాహనం హౌసింగ్ బోర్డ్ కాలనీలోనే ఉండటంతో అనుమానం వచ్చి మ్యాన్‌హోల్‌లో చూడగా అందులోనే శవంగా కనిపించాడు. కుటుంబ సభ్యులు, సమాచారం ఇవ్వగా రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. కాగా మ్యాన్ హోల్స్ అన్నీ లోతుగా ఉండటం వల్ల అవి శుభ్రం చేయడానికి చాలా ఇబ్బందులు ఎదురవుతాయని కార్మికులు చెబుతున్నారు. అవి శుభ్రం చేయాలంటే ఇద్దరు, ముగ్గురు ఉండాలని, మరి ఒక్కడే ఎందుకు దిగాడో తెలియడం లేదని కార్మికులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ, డీసీసీబీ చైర్మన్ కోరమోని వెంకటయ్య, కౌన్సిలర్ యాదగిరి గౌడ్, పురుషోత్తం, అధికారులు పరిశీలించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.


చంద్రయ్య (ఫైల్)

బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలి

పాలమూరు, జూన్ 20 : మునిసిపల్ కార్మికుడు చంద్రయ్య విధుల్లో ఉండి చనిపోవడంతో ఆ కుటుంబానికి రూ.ఐదు లక్షలు మునిసిపాలిటీ నుంచి చెల్లించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మునిసిపాలిటీ నాయకులు ఎర్రం నరసింహ, బాలరాజు డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పీఎఫ్, ఇన్సూరెన్స్ బకాయిలు చెల్లించాలని కోరారు.

సుంకేసుల జలాశయంలో మృతదేహం?

రాజోలి, జూన్ 20 : జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులోని సుంకేసుల జలాశయంలో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు జాలర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జలాశయానికి ఎగువ నుంచి వరద తగ్గడంతో డ్యాం అధికారులు గేట్లు మూసివేశారు. దీంతో గురువారం సాయంత్రం జాలర్లు చేపల వేటకు వెళ్లారు. డ్యాంపై నుంచి చూడగా మొదటి గేటు దిగువన గుర్తు తెలియని మృతదేహం తల పెకి తేలినట్లు కనిపిస్తోందని చెప్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ జగదీశ్వర్‌ను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం తాను డ్యూటీలో లేనని, శుక్రవారం ఆ స్థలాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు.

భూసార పరీక్షా కేంద్రంలో సీపీయూ చోరీ

జడ్చర్ల, జూన్ 20 : జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్‌గడ్డ ప్రాంతంలోని భూసార పరీక్ష కేంద్రంలో కంప్యూటర్ సీపీయూ చోరీ అయ్యిందని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. భూసార పరీక్ష కేంద్రంలో ఉన్న కంప్యూటర్ సీపీయూ బుధవారం అర్ధరాత్రి చోరీకి గురైందని ఏడీఏ ఆంజనేయులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

ఇసుక డంపుల గుర్తింపు


ఇసుక డంప్‌లను పరిశీలిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, జూన్ 20 : తిమ్మాజిపేట మండల కేంద్రంలోని మద్యం డిపో వెనుకాల ఉంచినట్లు ఇసుక డంపులను గురువారం అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జేకే.మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 15 టిప్పర్ల ఇసుక ఉన్నట్లు గ్రామస్థులు సమాచారం మేరకు ఎస్ఐ నరేందర్‌రెడ్డి, గిర్దావర్ పవన్‌కుమార్‌తో కలిసి ఇసుక డంపులను పరిశీలించామన్నారు. పోలీస్ వారికి స్వాధీనపర్చామన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను త్వరలో కలెక్టర్, ఆర్డీవో, మైన్స్ అధికారులకు సమర్పిస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

లింగాల, జూన్ 20 : నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని రాయవరం, దారారం, పద్మన్నపల్లి, చెన్నంపల్లి, అప్పాయిపల్లి గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగార్జున్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 40 లీటర్ల సారా, 1700 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెల్కపల్లి ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్ తెలిపారు. రాయవరంలో ఇద్దరు, దారారంలో ఇద్దరు, పద్మన్నపల్లిలో ఇద్దరు, అప్పాయిపల్లి ఒక మహిళ మొత్తం ఏడుగురిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, నాగర్‌కర్నూల్ జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెల్కపల్లి ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

నేడు దశాబ్ది యోగా దినోత్సవం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జూన్ 2 : జిల్లా పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో దశాబ్ది-అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెంకట్‌రాముడు, గంగాధర్, సురేష్, బాలనర్సింహులు, వనజారెడ్డి, రాము, సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి 9:30 గంటలకు వరకు యోగా దినోత్సవ వేడుకలు ఉంటాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

ఏటీఎంలో చోరీకి యత్నం


చోరీ కోసం ధ్వంసం చేసిన ఏటీఎం ఇదే

గద్వాల క్రైం, జూన్ 20 : జోగుళాంబ గద్వాల జిల్లాకేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎంను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి చోరీకి యత్నించారు. కానీ యంత్రాన్ని పూర్తిగా తెరవలేకపోవడంతో నగదును ఎత్తుకెళ్లలేకపోయారు. సీసీ కెమరాల ఫుటేజీ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ తెలిపారు. బ్యాంకు మేనేజర్ మనోజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

దేవరకద్ర పశువుల సంత వేలం


వేలం నిర్వహిస్తున్న అధికారులు

దేవరకద్ర, జూన్ 20 : మండల కేంద్రంలోని పశువుల సంతకు గురువారం వేలం నిర్వహించారు. పంచాయతీ ఈఓ సీత్యానాయక్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర నిర్వహించగా డీడీలు కట్టిన కాంట్రాక్టర్లు వేలంలో పాల్గొన్నారు. వేలం పాటలో గొర్రెలు, మేకలు రూ. 17 లక్షల 55 వేలకు రాంపాండు దక్కించుకున్నట్లు తెలిపారు. పశువుల సంత, తైబజార్‌కు సంబంధించి సరైన పాట రానందున వేలం వాయిదా వేశారు. వేలం దగ్గర ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ నాగన్న బందోబస్తును ఏర్పాటు చేశారు.

రాజాపూర్ సంత తైబజార్ వేలం

రాజాపూర్, జూన్ 20 : రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే సంతలో తైబజారుకు గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొమ్మిది నెలలకు వేలంపాట నిర్వహించారు. ఐదుగురు సభ్యులు వేలం పాటలో పాల్గొని వేలం పాటపాడారు. మండల కేంద్రానికి చెందిన పల్లె నాగరాజు రూ.1.44 లక్షలకు దక్కించుకున్నారని ఎంపీవో వెంకట్‌రాములు తెలిపారు.

పేట వ్యవసాయ శాఖ భేష్

» పనితీరులో రాష్ట్ర స్థాయిలో ప్రథమం

నారాయణపేట, జూన్ 20 : రాష్ట్ర స్థాయిలో నారాయణపేట జిల్లా వ్యవసాయశాఖ పనితీరు భేష్‌గా ఉండడంతో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వం ప్రతీ నెల పనితీరును వివిధ జిల్లాలను బేరీజు వేసుకోంటూ వ్యవసాయశాఖ ప్రశంసలను అందిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే నెలల్లో వరుసగా రెండు సార్లు జిల్లా వ్యవసాయశాఖ పనితీరు భేష్ ఉండడంతో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ నేతృత్వంలో వ్యవసాయాధికారులు, ఏఈవోల సమష్టి కృషితో వరుసగా రెండు నెలలు రాష్ట్రంలోనే నెంబవర్ వన్ స్థానంలో నిలవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. వ్యవసాయశాఖలో 11 అంశాల అమలును ప్రభుత్వం పరిగణలోకి తీసుకొంటుంది. పీఎం కిసాన్ ఈకేవైసీ, పీఎం కిసాన్ ఏబీపీఎస్, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్స్, పేమెంట్స్ రైతు బీమా, డెత్ క్లెయిమ్స్, యూరియా రిపోర్ట్, యాప్స్ అమలు, ఏఈవోల అటెండెన్స్, క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై నెలనెలా అందించే పాయింట్స్‌లో జిల్లా వ్యవసాయశాఖ అగ్రగామిగా నిలిచింది. మే నెలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నారాయణపేట జిల్లా 96.59 పాయింట్స్, ద్వితీయ స్థానంలో నిర్మల్ జిల్లాకు 93.53 పాయింట్స్ వచ్చాయి. చివరి 32వ స్థానంలో జనగామ జిల్లా నిలిచింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 9వ స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లా 86.39 పాయింట్స్, 18వ స్థానంలో వనపర్తి జిల్లా 81.83 పాయింట్స్, 20వ స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా 80.73 పాయింట్స్, 28వ స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా 78.67 పాయింట్స్ సాధించాయి.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

» ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అమరచింత, జూన్ 20 : రక్తదానం చేసి ప్రతీ ఒక్కరు ప్రాణదాతలు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం అమరచింతలో కాంగ్రెస్ కల్లుగీత విభాగం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన అభినందించారు. శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే



కలెక్టర్ ఆదర్శ్ సురభిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 20 : వనపర్తి జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభిని గురువారం ఆయన ఛాంబర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి, పూలబొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మైనారిటీ నాయకుల సన్మానం

వనపర్తి టౌన్ : కలెక్టర్ ఆదర్శ్ సురభిని జిల్లా మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్‌పాషా, నాయకులు చాంద్‌పాషా, షాజిద్ రసూల్‌షరీఫ్, రఫీక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేశ్వర్లు తదితరులు శాలువాతో సన్మానించి, పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

జనరల్ ఆస్పత్రి తనిఖీ

వనపర్తి వైద్యవిభాగం, జూన్ 20 : జిల్లా జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం జిల్లా జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ పలు వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎంతమంది స్టాఫ్ ఉన్నారని, నాలుగవ తరగతి సిబ్బంది ఎంతమంది ఉన్నారని, ఐసీయూ ఉన్నా కూడా ఎందుకు నిరుపయోగంగా ఉందని ప్రశ్నించారు. అలాగే కరోనా సమయంలో ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటు ఎందుకు ఉపయోగించడం లేదని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే కేసులను రెఫర్ చేయడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై ఏమాత్రం నమ్మకం కోల్పోకుండా చూడాలని, అందుకు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు, ఆర్‌ఎంవోలు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ చైతన్యగౌడ్ తదితరులున్నారు.

సమయపాలన పాటించాలి

పాన్‌గల్, జూన్ 20 : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించి క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కేతేపల్లి ప్రాథమిక పాఠశాలను ప్రార్థనా సమయంలో ఆయన సందర్శించి విద్యార్థులతో ప్రార్థన చేయించారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు



శిక్షణ తరగతులకు హాజరైన ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 20 : వనపర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గురువారం జిల్లా కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి డీడబ్ల్యూవో లక్ష్మీబాయి ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సీడీపీవో కృష్ణచైతన్య మాట్లాడుతూ నూతన సిలబస్ ఆధారంగా వనపర్తి ప్రాజెక్టులోని 230 మంది అంగన్‌వాడీ టీచర్లకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో బ్యాచ్‌కు మూడురోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకు శిక్షణ తరగతులు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శిగా మధుగౌడ్



గుండ్రాతి మధుగౌడ్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

వనపర్తి టౌన్, జూన్ 20 : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా గుండ్రాతి మధుగౌడ్ ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. రెండు రోజులుగా ఖమ్మంలో జరుగుతున్న వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ తృతీయ మహాసభలో గురువారం గుండ్రాతి మధుగౌడ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మధుగౌడ్‌కు జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్‌రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, జర్నలిస్టులు మల్యాల బాలస్వామి, కొండన్నయాదవ్, యాకూబ్, ముంత భాస్కర్, హెల్త్ కన్వీనర్ గంధం దినేష్, లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, సిల్వర్తి ఆంజనేయులు, కుమార్, తరుణ్, శ్రీనాథ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

రేవల్లి, జూన్ 20 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తమ ప్రతిభతో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి రూపాయల నగదు బహుమతితో పాటు, ప్రశంసాపత్రం, మెడల్, శాలువాతో సన్మానించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రేవల్లి క్లాస్‌మేట్ క్లబ్ సభ్యుడు నందకుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నగదు బహుమతి ఇచ్చిన దాత తలుపునూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలి : ఎస్సై

పెద్దమందడి, జూన్ 20 : అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలని అదేవిధంగా బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్సై శివకుమార్ అన్నారు. గురువారం రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్(డీఈఏ) వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఈఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, మేనేజర్ వి.అశోక్‌కుమార్‌లు డిపాజిటర్ అభద్రతల తొలగింపు, బ్యాంకు వైపు మొదటి అడుగు, డిపాజిట్లు మరియు డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవడం, లావాదేవీలు నిర్వహించడం, డిపాజిట్ ఖాతాలతో అదనపు ప్రయోజనాలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, భారతదేశంలో చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థ, వయో వృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం, ఇటీవల కల్పించిన సదుపాయాలు వంటి అంశాలపై వివరించారు. ఎంపీపీ రఘు, ఎంపీడీవో సద్గుణ, ఎంఏవో సైదులుయాదవ్, ఐకేపీ కృష్ణ, జైప్రకాష్, రిసోర్స్‌పర్సన్లు, అంబికా, ట్రైనర్స్ ఎం.విజయ్‌కుమార్, ఎస్.శశికళ తదితరులున్నారు.

రక్తహీనత నివారణకు కృషి చేయాలి

» ప్రతీ ఒక్క చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేయాలి

» ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పక్కన కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, జూన్ 20 : ప్రతీ ఒక్క చిన్నారికి నులి పురుగుల మాత్రలు వేసి రక్తహీనత నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్‌తో కలిసి ఆయన విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు(ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, నీటి పారుదల, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ చిన్నపిల్లలు మట్టిలో ఆడడం, ఆ తరువాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని, ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పుట్టపాకుల మహేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్రమోహన్, ఉప వైద్యాధికారి శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● పెబ్బేరు : పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో మునిసిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ మేకల కర్రెస్వామి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్రరావులు విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, మునిసిపల్ కమిషనర్ ఆదిశేషు, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్‌గౌడ్, ఏఎన్‌ఎం లావణ్య, హెడ్మాస్టర్ విష్ణువర్ధన్, నాయకులు ఎల్లయ్య, సాయినాథ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● శ్రీరంగాపురం : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, శ్రీరంగాపురం జడ్పీటీసీ సభ్యుడు ఎం.రాజేంద్రప్రసాద్‌యాదవ్ విద్యార్థినులకు నులి పురుగుల మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. ఎంపీటీసీ సభ్యుడు ఎల్లస్వామి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాముడు, ఎంపీహెచ్‌వో శివారెడ్డి, ఏఎన్‌ఎం శ్రీదేవి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మిరెడ్డి, కస్తూర్బా ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు కల్పన, శ్రీలత తదితరులున్నారు.

● గోపాల్‌పేట : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కస్తూర్బా పాఠశాలల్లో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమాల్లో మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ కృష్ణకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ దీప్తి, డాక్టర్ సెల్విన్, సీహెచ్‌వో సిద్దగౌడ్, సిబ్బంది సుచిత్ర, కౌసల్య, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని కేజీబీవీ తెలుగు, ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, ఎంపీడీవో వెంకటాచారి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, హెచ్‌ఎం ప్రశాంతి, వైద్య సిబ్బంది నర్సింహులు, ఏఎన్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పాన్‌గల్ : మండల కేంద్రంతో పాటు కేతేపల్లి, మహమ్మదాపూర్, రేమద్దుల తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు గురువారం పీహెచ్‌సీ సిబ్బంది నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రాజశేఖర్, కేతేపల్లి ఉన్నత పాఠశాలలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, సూపర్‌వైజర్లు సంతోషమ్మ, సుమనశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు రాంచందర్, మదన్‌గోపాల్, ఉపాధ్యాయ బృందం, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● వీపనగండ్ల : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో డాక్టర్ రాజశేఖర్ విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. వైద్య సిబ్బంది దయమని, విజయకుమారి, రాఘవేందర్, రామచంద్రమ్మ, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

● అమరచింత : డీఎంఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మునిసిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శరత్‌కుమార్, ఎంఈవో భాస్కర్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

● ఆత్మకూరు : పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శరత్‌కుమార్ నులి పురుగుల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డిలు హాజరై, మాట్లాడారు. అనంతరం చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. తహసీల్దార్ రాజు, ఎంపీడీవో సుజాత, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మునిసిపల్ కమిషనర్ నాగరాజు, ఎంఈవో భాస్కర్‌సింగ్, హెచ్‌ఎం సురేష్‌కుమార్, కౌన్సిలర్ రామకృష్ణ, ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్‌గౌడ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● మదనాపురం : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ జన్ను పద్మావతి వేశారు. మెడికల్ ఆఫీసర్ డా.భవాని, హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, ఎస్‌వో రేణుక పాల్గొన్నారు.

● పెద్దమందడి : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో మండల వైద్యాధికారి మంజుల ఆధ్వర్యంలో ఎంపీపీ రఘుప్రసాద్ విద్యార్థినులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో సద్గుణ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి

» మునిసిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ

» ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన ప్రజాప్రతినిధి



బాలికల వసతిగృహాన్ని పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్

పెబ్బేరు, జూన్ 20 : మండల కేంద్ర సమీపంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మునిసిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. గురువారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల సమస్యలను అధ్యాపకులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దాదాపు రూ.మూడు కోట్ల వ్యయంతో నిర్మించినటువంటి పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉండేందుకు గల కారణాలు తెలుసుకొని హాస్టల్‌లో అసౌకర్యాలను, వసతుల కొరతను ఇదివరకే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని మళ్లీ మరోసారి కలెక్టర్ దృష్టికి, అలాగే ప్రస్తుత ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆమె తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పట్టణ యువ నాయకుడు మేకల ఎల్లయ్య కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నీట్‌పై సీబీఐ విచారణ చేపట్టాలి

» సీపీఎం డిమాండ్

» అమరచింతలో ధర్నా



అమరచింతలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

అమరచింత, జూన్ 20 : నీట్ పరీక్షపై సీబీఐ విచారణ చేపట్టాలని అమరచింతలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీగా వచ్చిన సీపీఎం నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ సెంటర్‌లో బైఠాయించారు. ధర్నానుద్దేశించి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే నెలలో నిర్వహించిన నీట్ పేపర్ లీక్ అయ్యి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని విమర్శించారు. బీహార్ రాష్ట్రం పాట్నాలోని ఓ పరీక్షా కేంద్రంలో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 16 మందికి 720 మార్కులు రావడంతో నిజానిజాలు బయటికి వచ్చాయని అన్నారు. ఈ వ్యవహారంపై సీబీఐతో పారదర్శకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎన్‌టీఏను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, అజయ్, బుచ్చన్న, బెక్కెం విష్ణు, తిరుమల శ్రీనివాసులు, రవిప్రకాష్, కర్ణాకర్, మహిమూద్, రాజశేఖర్, విష్ణుసాగర్, కురుమన్న తదితరులున్నారు.

పెండింగ్ క్లెయిమ్స్ నిధులను విడుదల చేయాలి

» భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్



కార్మికశాఖ అధికారికి వినతిపత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

వనపర్తి టౌన్, జూన్ 20 : వెల్ఫేర్ బోర్డులో పుష్కలంగా ఉన్న నిధులతో వెంటనే పెండింగ్ క్లెయిమ్స్ నిధులను విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి వెల్ఫేర్ బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్నా కార్మిక శాఖ అధికారులు కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ క్లెయిమ్స్ నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వెల్ఫేర్ బోర్డులో సెస్సు ద్వారా రూ.3700 కోట్లు జమ అయ్యాయని, రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల క్లెయిమ్స్, జిల్లాలో 2019 నుంచి 2024 వరకు 2వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికులకు ప్రమాద మరణాలు, సహజ మరణాలు, వివాహ, ప్రసూతి కానుకలు ఇతర బెనిఫిట్స్ పెండింగ్‌లో పెట్టి కార్మికుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందన్నారు. ప్రమాద మరణానికి ఇస్తున్న రూ.6 లక్షలను రూ.10 లక్షలకు, సహజ మరణానికి ఇస్తున్న రూ.లక్షను రూ.ఐదు లక్షలకు, ప్రసూతి, వివాహాలకు ఇస్తున్న రూ.30 వేలను లక్షకు పెంచాలన్నారు. అనంతరం కార్మికశాఖ ఏఎల్‌వో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గంధం మదన్, కురుమయ్య, వెంకటయ్య, పుల్లయ్య, గోవిందు, నందిమల్ల రాములు, మన్నెం, నరసింహ, రమేష్, రాములు తదితరులున్నారు.

'తైబజార్ వసూలు నిలిపివేయాలి'

వనపర్తి టౌన్, జూన్ 20 : చిరు వ్యాపారులపై భారం వేస్తున్న తైబజార్ వసూలు నిలిపి వేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వనపర్తి మునిసిపాలిటీలో తైబజార్ వేలంతో కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై మునిసిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. మునిసిపాలిటీకి నష్టం చేకూరుస్తు, చిరు వ్యాపారులతో డబ్బులు వసూల్ చేస్తూ కొనసాగుతున్న దోపిడీకి అడ్డుకట్ట వేయాలన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ మునిసిపాలిటీలో తైబజార్ వసూలును నిలిపివేశారని, అదేవిధంగా వనపర్తిలో కూడా తైబజార్ వసూలు ఆపేలా ఎమ్మెల్యే, కలెక్టర్ చొరవ తీసుకుని చిరు వ్యాపారులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

» ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్

వనపర్తి రూరల్, జూన్ 20: ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్జున్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని, నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 24వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్లను నియమించాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, జిల్లా ఖేల్ కన్వీనర్ కేదార్నాత్ తదితరులున్నారు.

రజక సంఘం నూతన భవనం ప్రారంభం

చిన్నంబావి, జూన్ 20 : మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో రజక సంఘం నూతన భవనాన్ని ఎంపీపీ సోమేశ్వరమ్మ ప్రారంభించారు. గతంలో ఎంపీపీ నిధులు రూ.ఐదు లక్షలతో భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో సంఘం నాయకులు తిరిగి ఆమెను ఆశ్రయించడంతో రూ.ఎనిమిది లక్షలు విరాళంగా అందించారు. దీంతో నిర్మాణం పూర్తవడంతో గురువారం ఆమె రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలు ముఖ్యం కాదని, మనందరం సమష్టిగా ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కేసిరెడ్డి వెంకటరమణమ్మ, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, కేసిరెడ్డి చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ పల్లె మధు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ రైతుల అకౌంట్లలో నగదు జమ

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 20 : అంతర పంటల సాగు నిర్వహణ నగదు రైతుల అకౌంట్లో జమ అయినట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం యాజమాన్యానికి ఎకరానికి రూ.4200 చొప్పున 655 ఎకరాలకు రూ.27,52,375 నగదు జమ అయిందన్నారు. రెండో యాజమాన్య రైతులకు 2,917 ఎకరాలకు గాను రూ.1,22,54,760 నగదు జమ అయినట్లు పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో మిగతా ఆయిల్‌ఫామ్ రైతులందరికీ నగదు జమ అవుతుందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సరిపడా ఆయిల్ ఫామ్ మొక్కలు ప్రీయూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో కడుకుంట్ల వద్ద సిద్ధంగా ఉన్నట్లు ఆయన వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగుపై ఆసక్తి కలిగిన రైతులు ఆయిల్‌ఫామ్ క్లస్టర్ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల ఉద్యాన అధికారిని సంప్రదించాలని సూచించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 20 : ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రైతాంగం సమస్యలపై సమావేశమై, మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలను, తృణధాన్యాలను, ఎరువులను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు భూమి హక్కు పట్టాలు అందజేయాలని కోరారు. అదేవిధంగా, రూ.రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో పూర్తి చేయాలని, రైతు భీమా నిధులను రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రముఖ జనజ్వాల, కుశకుమార్, బొల్లి ఆదం రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

అమరచింత, జూన్ 20 : మండల పరిధిలోని మస్తీపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు కాంగ్రెస్ రాష్ట్ర కల్లుగీత విభాగం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అగ్రిప్ప, అనురాధ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెబ్బేరు రూరల్, జూన్ 20 : మండల పరిధిలోని రంగాపురం, జనుంపల్లి గ్రామాల్లో మృతి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ నాయకులు బొజ్జన్న, హనుమంతు కుటుంబాలను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు వనం రాములుయాదవ్, వనపర్తి మునిసిపల్ వైస్ చైర్మన్ ఎం.కర్రస్వామి, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు బంగారు బాట వేసేది ఉపాధ్యాయులే

పెబ్బేరురూరల్, జూన్ 20 : విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసేది ఉపాధ్యాయులేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రాంప్రసాద్ టీచర్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు.

'ఆత్మకూరు నుంచి నర్వ మండలానికి ఆర్టీసీ బస్సులు నడపాలి'

ఆత్మకూరు, జూన్ 20 : ఆత్మకూరు నుంచి నర్వ మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడపాలని ఎస్‌ఎఫ్‌ఐ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాఘవ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నర్వ మండలంలోని రాయికోడ్, నర్వ, నాగిరెడ్డిపల్లి, చిన్నకడుమూర్, మంతనగోడ్ గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం తరచు మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తుంటారని, సకాలంలో బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని వాపోయారు.

ముఖ్యంగా ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆత్మకూరు నుంచి నర్వ మండలం వరకు ఆర్టీసీ బస్సులను నడపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు రమేష్, భాను, నాగరాజు తదితరులున్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

కొత్తకోట, జూన్ 20 : పట్టణంలోని సర్వే నంబరు 362లోని ఒకరా 17 కుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేకపోతే నిరాహార దీక్ష చేపడతానని బీజేపీ దేవరకద్ర నియోజకవర్గ కోకన్వీనర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ భరత్‌భూషణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 362లోని ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, ఈయేడు ఫిబ్రవరి 10వ తేదీన ఈ విషయమై ప్రజావాణిలో దరఖాస్తు చేశానని గుర్తు చేశారు. జిల్లా అధికారులు స్పందించి భూమికి సంబంధించిన నకలు ఇవ్వాలని కొత్తకోట రెవెన్యూ అధికారులను ఆదేశించగా ఆ భూమిని ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ 2023 అక్టోబరు నెలలో నకలు ఇచ్చారన్నారు. కానీ నేటికీ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు భూమిని స్వాధీనం చేసుకొని ప్రజల అవసరాలకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే జులై ఐదో తేదీన చౌరస్తాలో నిరాహార దీక్ష చేపడతానని ఆయన పేర్కొన్నారు.